# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
గురువారం 10 07 2025
సంపుటి 1 సంచిక 71
పేజీలు : 03
UDYAM / TS-09-0148996



## విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఆసక్తి గల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము



జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
ఆర్.సీ. ఇన్చార్జులు
మండల రిపోర్టర్లు
క్రైమ్ రిపోర్టర్లు

73375 46647

దశ PRESS
ప్రత్యేక ప్రతినిధి తెలంగాణ
Off. Add.: H. No. 2-1-131/97, 1st floor, Rd no 6, Venkatramana Colony, Nagol, Hyderabad -TG - 500068.
www.DASHANEWS.com
(మీ వివరాలను వాట్సప్లో పంపగలరు)




## కేసీఆర్ హయాంలో సంతోషంగా మైనార్టీలు

- జూబ్లీ హిల్స్ లో బీఆర్ఎస్ ను గెలిపించాలి
- మైనార్టీల భేటీలో మాజీ మంత్రి హరీష్ రావు

**దశ, హైదరాబాద్:** తెలంగాణ భవన్ లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు హజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ సమాజం జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నది. కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు. ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలి. కేసీఆర్ ఉన్నప్పుడు మైనార్టీలు సంతోషంగా ఉన్నారు. షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, మైనార్టీ విద్యాసంస్థలు, అందరికీ ఇంగ్లీష్ మీడియం విద్య అందించారు. అంతేకాదు దేశంలో మొదటిసారి ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనమిచ్చి గౌరవించిన రాష్ట్రం తెలంగాణ. రంజాన్ తోఫా ఇచ్చి ముస్లిం సోదరుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాడు కేసీఆర్. కాంగ్రెస్ ఎన్నికల్లో ఏం చెప్పింది మైనార్టీ సబ్ ప్లాంట్ ఇస్తాం. నాలుగువేల కోట్లు మైనార్టీలకు బడ్జెట్ కేటాయిస్తాం. ఇమామ్, మౌజన్లకు 5000 నుండి 12 వేలకు పెంచుతామన్నారు. ఓవర్సీస్ స్కాలర్షిప్ కేసిఆర్ 20 లక్షలు ఇస్తే మేము 25 లక్షలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారు.



# 12 నుంచి వడ్డీ లేని రుణాలు

## డ్వాక్రా మహిళలకు ప్రతి ఏడాది 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు
## మహిళలనీ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం: భట్టి

**దశ, హైదరాబాద్:**
రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా మహిళలకు ప్రతి ఏడాది 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. మొదటి సంవత్సరంలో 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామన్నారు. ఈనెల 12 నుంచి 18 వరకుఅన్ని నియోజకవర్గాల్లో వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయబోతున్నాం, మహిళలనీ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద విద్యార్థులు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో కూడిన విద్యను అప్పగించడానికి ఒక్కో పాఠశాలకు 200 కోట్లు కేటాయించి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ దక్కదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈనెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ చేస్తామని తెలిపారు. కృష్ణా, గోదావరి నీళ్లు వాడుకోండని కేసిఆర్ ప్రకటన చేసిన విషయాన్ని వీడియోలతో సహా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాభవన్ లో చూపించారు. కృష్ణా, గోదావరికి బేసిన్ ప్రాజెక్టుల్లో నీళ్ల గురించి లెక్కలతో సహా

..మిగతా 3వ పేజీలో →

# ఎరువుల కొరత తీరుస్తాం

## సీఎం రేవంత్ రెడ్డి వినతికి స్పందించిన కేంద్రం



**దశ, న్యూ ఢిల్లీ:** తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.మంగళవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రానికి సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్కు సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో యూరియాను నిరాటంకంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి పై స్పందించిన కేంద్ర మంత్రి నడ్డా రైతుల అవసరాలను తీర్చడానికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణకు అవసరమైన మేరకు సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సమానంగా ఎరువులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కోరారు.ఇదే సమయంలో తెలంగాణలో యూరియా వినియోగం పెరుగుతుండటంపై కేంద్ర మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 202324 యాసంగి తో పోలిస్తే 202425 యాసంగి లో యూరియా అమ్మకాలు 21% అధికమయ్యాయని అన్నారు.రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని ప్రస్తావించారు.

# విద్యార్థుల కోసమే కూల్చలేదు

## ఫాతిమా కాలేజీపై ఏవీ రంగనాథ్



**దశ, హైదరాబాద్:** పాతబస్తీలోని సూరం చెరువు పరిరక్షిత ప్రాంతంలో (ఎఫ్టీఎల్) ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చివేతకు సంబంధించి వెల్లువెత్తుతున్న విమర్శలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. సామాన్యుల నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు, ఒవైసీ కాలేజీ విషయంలో ఎందుకు మినహాయింపు ఇస్తున్నారని వస్తున్న ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు.ఈ విషయంపై ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ... "ఫాతిమా కాలేజీని ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించినందున గత ఏడాది సెప్టెంబర్లోనే కూల్చివేసేందుకు ప్రయత్నించాం. అయితే, ఆ కాలేజీలో 10,000 మందికి పైగా పేద ముస్లిం బాలికలు, యువతులు కేజీ నుంచి పీజీ వరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారనిమాదృష్టికివచ్చింది"అని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభ్యున్నతికి ఈ విద్యాసంస్థ ఎంతో దోహదపడుతోందని ఆయన అన్నారు.ఒక సామాజిక ప్రయోజనం కోసం నడుస్తున్న సంస్థ కావడంతోనే మానవతా దృక్పథంతో ఆలోచించి కూల్చివేత చర్యలను నిలిపివేశామని రంగనాథ్ వివరించారు. అయితే, ఇతర ఎంఐఎం నేతల అక్రమ నిర్మాణాల విషయంలో కఠినంగానే వ్యవహరించామని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబ్జా చేసిన అనేక భారీ నిర్మాణాలను కూల్చివేశాం. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఆస్తులను మజ్లిస్ నాయకుల నుంచి స్వాధీనం చేసుకున్నాం. చాంద్రాయణగుట్టలో ఓ ఎంఐఎం కార్పొరేటర్ స్థలాన్ని కూడా రికవరీ చేశాం" అని ఆయన గుర్తుచేశారు.కేవలం సామాజిక కారణాలతోనే ఫాతిమా కాలేజీపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నామని, దీన్ని బలహీనతగా చూడవద్దని ఏవీ రంగనాథ్ పరోక్షంగా ప్రస్తావించారు.

# మండలానికి ఐదు ఎంపీటీసీలు!

## ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్ జారీ

**దశ, హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ ఎంపీటీసీ డీలిమిటేషన్ కు సంబంధించిన షెడ్యూల్ను జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డైరెక్టర్ సృజన. కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచనలతో కూడిన సర్క్యులర్ ను జారీ చేశారు. కొన్ని గ్రామ పంచాయతీలు సమీప మున్సిపాలిటీలో విలీనం కావడం, ఇతర పంచాయతీలలో కలపడంతో ఈ పునర్వ్యవస్థీకరణ అవసరమైంది. తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ, చట్టం ప్రతీ మండల ప్రజా పరిషత్లో కనీసం 5 ఎంపీటీసీలు ఉండాలని చెబుతోంది. ఇందులో భాగంగా ప్రభావిత ఎంపీటీసీలను కొత్త ఎంపీటీసీలుగా క్రమబద్ధీకరించడం లేదా సమీపంలోని ఎంపీటీసీలలో విలీనం చేయడానికి చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.

**ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్ .**
ముసాయిదా ప్రచురణ: 8.07.2025
అభ్యంతరాల స్వీకరణ: 8.07.2025 నుంచి 9.07.2025
అభ్యంతరాల పరిష్కారం: 10.07.2025 నుంచి 11.07.2025; తుది ప్రచురణ: 12.07.2025

# నాంపల్లి స్పెషల్ కోర్టుకు ఎంపీ లక్ష్మణ్



**దశ, హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల సమయంలో ముషీరాబాద్ లోనే దోమలగూడ పోలీస్ స్టేషన్ మరియు సూర్యాపేట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదులో భాగంగా బుధవారం బిజెపి ఎంపి డాక్టర్ కె. లక్ష్మణ్ నాంపల్లి స్పెషల్ కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభంజనాన్ని ఎదుర్కోలేక, అప్పటి BRS ప్రభుత్వం మరియు నాయకులు రాచరిక విధానంలో తప్పుడు కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు.ఈ వేధింపుల నేపథ్యంలో, వేలాది మంది భాజపా కార్యకర్తలు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా అనుసరిస్తోంది. మేము నమ్మిన సిద్ధాంతాల కోసం, దేశం కోసం పనిచేస్తున్న నిబద్ధత గల కార్యకర్తలం. న్యాయస్థానాల పట్ల, ధర్మం పట్ల మాకు సంపూర్ణ నమ్మకం ఉంది. BRS, కాంగ్రెస్ పార్టీల కక్ష సాధింపు చర్యలకు లొంగకుండా, మేము దేశం కోసం పని చేస్తూనే ఉంటాం," అని పేర్కొన్నారు.



## గుజరాత్ లో కూలిన వంతెన

**దశ, గాంధీనగర్ :** గుజరాత్లో ఘోర ప్రమాదం జరిగింది. బుధవారం ఉదయం ఆనంద్ జిల్లాలోని ఓ భారీ వంతెన కూలిపోయి 13మంది మరణించారు. వివరాల్లోకి వెళితే.. గుజరాల్లోని ఆనంద్ జిల్లాలో ఉన్న మహిసాగర్ నదిపై 40 సంవత్సరాల క్రితం ఈ వంతెనను నిర్మించారు. ఈ వంతెనకు ఆత్మహత్యల నిలయం అనే మరో పేరు కూడా ఉంది. ఎందుకంటే ఈ వంతెనపై నుంచి దూకి ఇప్పటి వరకు చాలా మంది ఆత్మహత్య చేసుకోవడంతో స్థానికంగా ఉన్న వారు దీన్ని అలా పిలుస్తున్నారని కొన్ని నివేదికలు వెల్లడించాయి. అయితే ఈ వంతెన నిర్మించి చాలా ఏళ్లు కావడంతో దీనికి మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఈ వంతెన పక్కనే కొత్త వంతెన నిర్మించడానికి ప్రణాళికలు రూపొందించారు.కొత్త వంతెన నిర్మాణానికి ఆమోదం కూడా లభించింది. కానీ ఇంకా పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికే మరమ్మత్తులు అవసరమైన వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు మరింత శిథిలావస్థకు చేరుకుంది.ఈ క్రమంలోనే బుధవారం వాహనరాకపోకలు సాగిస్తున్న సమయంలో బ్రిడ్జ్ ఒక్కసారిగా కుప్పకూలింది.

# తెగిపడిన 11 కేవీ విద్యుత్ తీగ..
# షార్ట్ సర్క్యూట్తో 18 గొర్రెలు మృతి



**దశ, నెక్కొండ:** నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో 11 కేవీ విద్యుత్ లైన్ మూగ జీవాల పాలిట శాపమైంది. మంగళవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు వైరు తెగిపడగా గొర్రెల పాకలోని మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. పెద్దకొర్పోలులో 11 కేవీ విద్యుత్ లైన్ తెగిపడి గొర్రెల షెడ్డుపై పడి పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన అర్ధరాత్రి దాటాక చోటు చేసుకుంది. నూకల లక్ష్మీకి చెందిన 18 పెద్ద గొర్రెలు, పిల్లలు మృత్యువాత పడ్డాయి. ఈ సందర్భంగా బాధితురాలు లక్ష్మి రోదిస్తూ గ్రామంలోని పలు ఇళ్ల మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైరు ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో విద్యుత్ వైరు తెగిపడిందన్నారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గొర్రెల పాకలోని 18 గొర్రెలు, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. 20 గొర్రెలు అస్వస్థతకు గురైనట్లు తెలిపింది. గొర్రెల పాక పూర్తిగా దగ్ధం అయిందన్నారు. ఈ ఘటనలో మొత్తం రూ. 4 లక్షల ఆస్తి నష్టం జరిగింది. నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది. దీంతో పాటు ఇళ్ల మీదుగా ఉన్న 11 కేవీ లైన్ను తొలగించి గ్రామ మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ మార్చాలని కోరారు. ఇప్పటికే పలువురి పశువులు, మూగ జీవాలు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## 'సిగాచి' ప్రమాదం..
# ఆ 8 మంది ఆచూకీ లభించడం అసాధ్యం

**దశ, సంగారెడ్డి:** సిగాచి పరిశ్రమ పేలుడు ఘటన లో ఆచూకీ లభించని 8 మంది కార్మికులపై అధికారుల కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక 8 మంది ఆచూకీ లభించడం అసాధ్యమని తేల్చేసారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్ ప్రమాద సమయంలో కాలి బుడిదై ఉంటారని అనుమానిస్తున్నారు. ఇప్పటికి 100 కి శాంపిల్స్ సేకరించినా డీఎన్ఏ మ్యాచ్ కావడంలేదు. ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లిపోవాలని అధికారులు సూచించారు. మూడు నెలల తర్వాత తిరిగి రావాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. అప్పటి వరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు జరుపుతామని అధికారులు చెబుతున్నారు. బాధితుల కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

# సవాళ్ల వార్

## స్థానిక సంస్థల ఎన్నికల ముందు వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయాలు

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రా రమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రావడం లేదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనేనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. మొత్తం మీదస్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈరకమైన సవాళ్లు, ప్రతి సవాళ్లు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎక్కువయ్యాయన్నది వాస్తవం.

దశ
నిజం.. నిర్భయంగా..
02
గురువారం
10-7-2025
WWW. DASHANEWS .COM

# విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై శిక్షణ

**దశ, ఎల్బీనగర్ :** విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. బుధవారం ఎల్బీనగర్ లోని చిల్డ్రన్ ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 545 మందికి 15 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. .చిల్డ్రన్ ట్రాఫిక్ పార్కులో రోడ్డు సంకేతాల వర్గీకరణపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమాలకు కొర్రెములలోని అప్పర్ ప్రైమరీ స్కూల్, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ధతర్పల్లి ఉన్నత పాఠశాల, ప్రతాప సింగారంలోని అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ స్కూల్, పీర్జాదిగూడలోని కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్, కాకతీయ, యాదగిరిగుట్ట దాతుపల్లిలోని ప్రాథమిక పాఠశాల, వనస్థలిపురంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు చిల్డ్రన్ ట్రాఫిక్ పార్క్‌ను సందర్శించి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలకు హాజరయ్యారు.



యాచారంలో..



భద్రాద్రి కొత్తగూడెంలో..



సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు...



సూర్యాపేటలో..



సాగర్ రింగ్ రోడ్డు, హయత్ నగర్ లో ర్యాలీ



# కార్పొరేట్ శక్తులకు బిజెపి ఊడిగం

- మోడీ సర్కార్"పై తిరగబడాలని పిలుపు
- ప్రైవేటీకరణ ముప్పునుంచి ప్రభుత్వ సంస్థలను రక్షించుకుందాం
- కార్మికులు కర్షకులు ఉద్యోగులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న కేంద్రం
- విపక్షాల జిల్లా నేతలు ఎస్ కె సాబీర్ పాషా మచ్చ వెంకటేశ్వర్లు
- కొత్తగూడెంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేఖ విధానాలు కార్మికచట్టాల సవరణ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర కార్మిక ఉద్యోగ సంఘాలు అసోసియేషన్లు ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డిమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌనె మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు...

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తుందని టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ అన్నారు. బుధవారం జరిగిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా పేర్కొన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం కాపు కృష్ణ మాట్లాడారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబర్స్ తుమ్మ శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీలు అశోక్, శివ, రవి వర్మ, తిరుపతి, పిట్ సెక్రెటరీలు సూరజ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, అశోక్, అరుణ్, జైపాల్, అమరేందర్, అనుదీప్, అసిస్టెంట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో...

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన నల్లాల బావి, వాణిజ్య భవన్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. అనంతరం కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు, నాగయ్య, ప్రభాకర్, బాలకృష్ణ నర్సన్న తదితరులు పాల్గొన్నారు .

## రంగారెడ్డి జిల్లా యాచారంలో...


బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా యాచారం మండల కేంద్రంలో సాగర్ రహదారి పై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారీ ప్రదర్శన, నిరసన చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ , సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాన్నక్ నగర్ మాజీ సర్పంచ్ డి పెద్దయ్య, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పీరాటి వెంకటయ్య, పిఎన్ఎమ్ జిల్లా నాయకులు భూషణ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ కుమార్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ మౌనిక, జిఎంపిఎస్ నాయకులు బర్ల మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు ఉడతల జంగయ్య, లాజర్, శ్రీరాములు, జంగయ్య, ఆంజనేయులు, కుమార్ ,భాస్కర్, గోపాల్, శ్రీశైలం, పి సత్యం, అంగన్వాడి అండాలు, భారతమ్మ, మిషన్ భగీరథ యాదయ్య, వెంకటేష్ ,రవి, క్రీడా రాములు, కృష్ణ మధ్యాహ్న భోజనం నరేందర్, పద్మ, ఆశ శోభ, బాలమణి, బీసీ డబ్ల్యూ బాల్రాజ్, శ్రీరాములు గ్రామపంచాయతీ బోడ కృష్ణ, రాము, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ లో...

కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా సంస్కరణలు చేస్తోందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహా అన్నారు. బుధవారం నిర్వహించిన సమ్మెలో భాగంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కార్మికులతో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు సుమలత, గుండె శివకుమార్, మహేష్, ఆలేటి ఆటం, కార్మికులు మైసయ్య ,జంగయ్య, నరసింహ, మైపాల్, జ్యోతి బస్, మైసయ్య, రవి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ రింగ్ రోడ్డు, హయత్ నగర్ లో ర్యాలీ ...

కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపు మేరకు సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు బుధవారం కాదు తొక్కారు. సమ్మెలో భాగంగా సాగర్ రింగ్ రోడ్ చౌరస్తా నుంచి ఎల్బీనగర్ చౌరస్తా వరకు, హయత్ నగర్ నుంచి ఆటో నగర్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య సీఐటీయూ, సీపీఎం నాయకులు గడ్డం రవీందర్. మంతాని యాదయ్య పొట్టేపాకు రామస్వామి దండు రాధా గంగమ్మ పి.లక్ష్మయ్య. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి, నాయకులు చింతపల్లి కృష్ణయ్య, కొత్త గణేశ్ గౌడ్, తిరుమల సంధ్య, భీమనపల్లి కనకయ్య, సీహెచ్ మల్లేశం, నక్క అంజయ్య, సుందర్, దయానంద్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శిఉప్పల శ్రీనివాస్ గుప్తా

**దశ, ఎల్బీనగర్:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ చార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నాగోల్ లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్ కుమార్, గౌరీ, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ప్రమీల, దీపక్, రమ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరికి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బైరామల్‌గూడ చెరువును పరిశీలించిన రంగనాథ్



కబ్జాదారులకు ఎమ్మెల్యే అండదండలు
రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి




**దశ , ఎల్బీనగర్:** నియోజకవర్గంలోని చెరువు లపై హైడ్రా ఫోకస్ చేస్తున్నది. అనేక చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయని, ఉన్న నీటి వనరులను కాపాడాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చెరువుల కబ్జాలపై దృష్టి సారించారు. ఎల్బీనగర్ లోని బైరామల్ గూడ చెరువు కబ్జాకు సంబంధించి రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన హైడ్రా కమిషనర్ తన అధికార బృందంతో కలిసి బుధవారం బైరామల్ గూడ చెరువును పరిశీలించి, కబ్జా అయిన స్థలాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరలో ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. చెరువు పరిసరాల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపడతామని, ఇందుకు సంబంధించి అన్ని శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. మరొకసారి ఎల్బీనగర్ లో పర్యటించి అన్ని చెరువులను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ... బైరామల్ గూడ చెరువు కబ్జాపై గతంలో రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తీవ్రంగా స్పందిం◌ారని గుర్తు చేశారు. బైరామల్ గూడ చెరువును ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తన అనుచరులు కబ్జా చేయడంతోనే హస్తినాపురం డివిజన్ లోని రెడ్డి కాలనీతో పాటు 150 కాలనీల నుంచి వచ్చే వరద నీరు వివిధ కాలనీల్లోని ఇండ్లకు చేరుతుందని తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అండదండలతో చాపల చెరువు, బైరామల్ గూడ చెరువులతోపాటు ఎల్బీనగర్ లోని ఇంకా కొన్ని చెరువులు కబ్జా చేసి, ప్లాట్లు చేసి అమ్ముకున్నారని మల్‌రెడ్డి రాంరెడ్డి ఆరోపించారు. ఎల్బీనగర్ లోని చెరువులను పరిరక్షించడానికి అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టి, పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ వెంట హైడ్రా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

03
గురువారం
10-7-2025
WWW.
DASHANEWS
.COM

## భారత్‌లోనూ గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్'

**దశ, న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఏ సమాచారం కావాలన్నా.. 'గూగుల్ సెర్చ్' ఓపెన్ చేయాల్సిందే! ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 శాతం మందికి ఇదే పెద్దదిక్కు. యూజర్లు అడిగిన సమాచారాన్ని.. సంబంధిత వెబ్‌లింక్‌లను వెతికి ఇస్తుంది. అయితే, చాట్‌జీపీటీ రాకతో గూగుల్ కూడా 'ఏఐ' వైపు అడుగులు వేసింది. తన సెర్చ్ ఇంజిన్‌కు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేసింది. ఇప్పటికే అమెరికాలో విడుదలై విజయవంతంగా సేవలు అందిస్తున్న 'గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్' ఇప్పుడు భారత్ లోనూ అందుబాటులోకి వచ్చింది. ఇప్పటివరకు గూగుల్ లో ఏదైనా వెతికితే.. అందుకు సంబంధించిన వెబ్‌లింక్‌లు మాత్రమే వచ్చేవి. కొన్ని సంక్లిష్టమైన ప్రశ్నలకు జవాబులు దొరికేవి కాదు కానీ, ఈ సరికొత్త ఏఐ మోడ్ టూల్‌తో.. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం దొరుకుతుంది. వినియోగదారుల మనసులో ఏమున్నా.. వాటికి గూగుల్ ఏఐ టూల్ 'జెమిని' సహాయంతో సమాధానాన్ని అందిస్తుంది. అందుకే, ఈ గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్‌ను 'జెమిని 2.5' వెర్షన్‌గా చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇంగ్లీషులో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే తెలుగుతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ సేవలు అందించనున్నది







ఢిల్లీలో పాత పెట్రోల్, డీజిల్ వాహనాలపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు భారీగా పడిపోయాయి. గత కొద్ది రోజుల్లో పాత కార్ల ధరలు 40 నుండి 50 శాతం వరకు తగ్గాయి. ఢిల్లీ ప్రభుత్వ నియమాలు, కోర్టు ఆదేశాల కారణంగా పాత వాహనాల అమ్మకాలపై చాలా ప్రభావం పడిందని అక్కడి వ్యాపారులు అంటున్నారు. రాజధానిలో సుమారు 60 లక్షల పాత వాహనాలు ఈ ఆంక్షల వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యాయని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అనే పరిశ్రమ సంఘం పేర్కొంది. ఢిల్లీలో జూలై 1 నుంచి పాత వాహనాలపై నిషేధం అమల్లోకి రావాలి. అయితే, ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్, పర్యావరణ మంత్రి ఇచ్చిన లేఖ తర్వాత ఈ నిషేధాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఎందుకంటే ఎండ్ ఆఫ్ లైఫ్ వాహనాలపై నిషేధం పూర్తిగా రద్దు కాలేదు. ఈ నిర్ణయం తర్వాత కూడా సీజ్ చేసిన వాహనాల భవిష్యత్తుపై గందరగోళం కొనసాగుతోంది. ప్రభుత్వం కొద్దిగా ఊరటనిచ్చినా పాత వాహనాల యజమానులు, వ్యాపారులకు పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదు. ఢిల్లీలో నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లు నిండిన పెట్రోల్ కార్లను, 10 ఏళ్లు నిండిన డీజిల్ కార్లను నడపడానికి అనుమతి లేదు. కోర్టు ఆదేశాల తర్వాత ఢిల్లీ ప్రభుత్వం ఈ పాత వాహనాలకు ఇంధనం పోయడంపై కూడా నిషేధం విధించింది. అంటే, జూలై 1 నుంచి ఈ వాహనాలు రోడ్లపైకి రాకూడదు. అయితే, వ్యాపారులు, సామాన్య ప్రజలు దీనిపై నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌ను ఈ ఆంక్షలను తొలగించమని కోరింది. అయినప్పటికీ వ్యాపారులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు.

### గతంలో 60 లక్షలు.. ఇప్పుడు 45 లక్షలకూ కష్టమే...

ఇప్పుడు తమ పాత కార్లను కేవలం పావు వంతు ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని అక్కడ వ్యాపారులు చెబుతున్నారు. ఉదాహరణకు, గతంలో రూ.6 7 లక్షలకు అమ్ముడైన లగ్జరీ సెకండ్ హ్యాండ్ కార్లు ఇప్పుడు రూ.45 లక్షలకు కూడా అమ్ముడుపోవడం కష్టంగా మారిందని తెలిపారు.పాత వాహనాలను సాధారణంగా పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి ఇతర రాష్ట్రాలకు అమ్ముతుంటారు. కానీ ఇప్పుడు ఇతర రాష్ట్రాల కొనుగోలుదారులు కూడా బేరం ఆడుతున్నారు. ఎందుకంటే వారికి ఢిల్లీలో ఉన్న పరిస్థితి గురించి తెలుసు. కరమ్ బాగ్, ప్రీత్ విహార్, పీతంపుర, మోతీ నగర్ వంటి ప్రాంతాల్లో 1000 మందికి పైగా వ్యాపారులు సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు ఈ వ్యాపారులకు భారీ నష్టాలు వస్తున్నాయి. వ్యాపారులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఢిల్లీ నుంచి పాత వాహనాలను వేరే రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఈ సర్టిఫికెట్ తప్పనిసరి. గతంలో ఈ ప్రక్రియ సులువుగా ఉండేది.. కానీ ఇప్పుడు ఆలస్యం, టెక్నికల్ సమస్యలు పెరిగాయి. మొత్తం మీద, పాత వాహనాలపై పెట్టిన ఆంక్షలు ఢిల్లీ సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి.

..: దశ, న్యూఢిల్లీ :..



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో...

## ఆక్రమణలను త్వరలో తొలగిస్తాం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మునగనూర్, ఇంజాపూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథన్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆక్రమణలకు గురైన నాలాలు, చెరువుల పరిస్థితిని హైడ్రా కమీషనర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు. హైడ్రా కమీషనర్ రంగనాథన్ వీలైనంత త్వరలో ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. చెరువు పరిసరాల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపడతామని, ఇందుకు సంబంధించి అన్ని శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## 'ఈఓ, సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి'

**దశ, హైదరాబాద్ :** భద్రాచలం శ్రీ సీత రామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవి, ఆలయ సిబ్బందిపై దాడి చేసిన ఆలయ భూ అక్రమణదారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కార్యనిర్వహణాధికారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.ఆంజనారెడ్డి, అధ్యక్షుడు ఎ.నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.మారుతి, ఉపాధ్యక్షుడు ఎం.సత్య చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి కె.రాజేష్ కుమార్, ఎ.నాగేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈఓ, సిబ్బందిపై దాడిపట్ల సంఘం ప్రతినిధులు ముక్త కంఠంతో తీవ్రంగా ఖండించారు. శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూములు పురుషోత్తపట్నం గ్రామం నందు ఉన్నాయని, చాలా కాలం నుండి అక్రమణలకు గురికావడం, కొత్త నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఎండోమెంట్ ట్రిబునల్ లో అక్రమణలను తొలగించుటకు కేసు వేయగా గౌరవ న్యాయస్థానం అక్రమణలు తొలగించుటకు ఆదేశాలు జారి చేసిందన్నారు. ఏపీ హైకోర్టు తీర్పు, గౌరవ న్యాయస్థానముల ఆదేశాల ప్రకారం అక్రమణలు తొలగించడానికి ఈఓ రమాదేవి, ఆలయ సిబ్బంది పురుషోత్తపట్నం గ్రామానికి వెళ్ళారు. అక్కడి అక్రమణదారులు ఈఓ, సిబ్బందిపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈఓ, సిబ్బందిపై భూ అక్రమణ దారులు దాడికి పాల్పడటం పై వెంటనే స్పందించి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన దేవాదాయ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, దేవాదాయ శాఖ కమీషనర్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డికి సన్మానం



**దశ, భద్రాద్రి కొత్తగూడెం :** విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందిస్తున్న సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డిని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రుద్రంపూర్ లో గల సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో గత తొమ్మిది సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం ద్వారా నిరుపేద ఎస్సీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ నమస్తే తెలంగాణ దినపత్రిక విలేకరి షబీర్ తల్లితండ్రులు కందుల గురుమూర్తి కత్తి భాస్కర్ తిట్ల శంకర్ తీట్ల లీలా సరోజ సంతోష్ లక్ష్మి నమిల్ల రాము దుర్గాభవాని భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం గడువు పెంపు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం :** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణకు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగిసిపోయిందన్నారు. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.

## లక్ష్మీనారాయణ సేవలు చిరస్మరణీయం: మద్దెల శివకుమార్

**దశ, భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెంలోని ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థలైన వసుంధర సుమంగళీ అధినేత దివంగత తాటిపల్లి లక్ష్మీనారాయణ వర్ధంతి కార్యక్రమానికి బుధవారం భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ హాజరై లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వసుంధర సుమంగళి యజమాని తాటిపల్లి శంకర్ బాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, సామాజిక రాజకీయ దురంధరలు తాళ్లూరి వెంకటేశ్వరరావు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు గిడ్ల పరంజ్యోతి రావు, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గుగులోత్ కృష్ణ, లాల్ సింగ్, సామాజిక సేవ తత్పరులు లగడపాటి రమేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కొదుమూరి రమేష్ పల్లపోతు వాసు, గునిపాటి ఆనంద్, వారణాసి సురేష్, శంకర్



ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లావుడియా సత్యనారాయణ మాజీ జడ్పిటిసి సభ్యులు గిడ్ల పరంజ్యోతి రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తుంపులు రాములు, కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ బండి అమృతరావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పి.సురేందర్, శ్రీనివాస్ స్థానిక పెద్దలు గుగులోత్ చందర్, శంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 24 నుంచి వైఎంసీఏ కార్గిల్ విక్టరీ స్పోర్ట్స్ ఫెస్టివల్



**దశ, హైదరాబాద్ :** వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ నారాయణగూడ బ్రాంచి ఆధ్వర్యంలో ఈ నెల 24,25,26 తేదీల్లో 25వ వార్షిక వైఎంసీఏ కార్గిల్ విక్టరి స్పోర్ట్స్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రిస్ట్ లీ గైస్, ప్రతినిధి బిజె వినయస్వరూప్ తెలిపారు. బుధవారం నారాయణగూడలోని వైఎంసీఏలో వారు మాట్లాడుతూ బాల బాలికలకు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్, వాలీ బాల్, ఖోఖో, కబడ్డి, కరాటే, చెస్, కిక్ బాక్సింగ్, బాక్స్ క్రికెట్, మార్చ్ ఫాస్ట్ తదితర పోటీలు ఉంటాయని తెలిపారు. 17 ఏళ్ళ లోపు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులు. ఈనెల 22వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు సూచించారు. వివరాలకు సెల్: 7799665544, 7032660614, 9391025959.

## ఘనంగా ఏబివి పి 77వ ఆవిర్భావ దినోత్సవం



**దశ, ఇబ్రహీం పట్నం :** ఏ బి వీ పి 77వ ఆవిర్భావ దినోత్సవం , జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని బుధవారం వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపి శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9 నా కేవలం ఐదుగురుతో ప్రారంభం అయి ఈ రోజు ప్రపంచం లోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది అన్నారు . ఏబీవీపీ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేసారు. వారి ఆశయాలను మరువొద్దు. ఏబీవీపీ విద్యార్థుల కోసమే కాదు సమాజం కోసం కూడా పని చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీర పట్నం జిల్లా కన్వీనర్ శివకృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ పటేల్,గు ణవంత్ రెడ్డి రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ పవన్ నగర కార్యదర్శి రుద్రపల్లి మహేందర్ హైదరాబాద్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నవీన్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పుప్పాల ఆదర్శ్,అజయ్, జస్వంత్, నవదీప్, కార్తీక్, వంశీ, తదితరులు కార్యకర్త మిత్రులు పాల్గొన్నారు

## 12 నుంచి వడ్డీ లేని రుణాలు

### మొదటి పేజీ తరువాయి

చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో చర్చించడానికి సిద్ధంగా ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని ఇప్పటికే చెప్పారు, అదే విషయాన్ని మరోసారి చెబుతున్నాం. కృష్ణ, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇచ్చిన మాట ప్రకారం 3 నెలల్లోనే ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసింది, రుతుపవనాలు మొదలుకాగానే 9 రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా జమ చేశాం. 10 సంవత్సరాల కాలంలో నాలుగు దఫాలుగా 25,000 చొప్పున బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తే అవి వడ్డీకే సరిపోలేదని భట్టి విక్రమార్క అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 12,500 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా 50 లక్షల మంది పేదలు ప్రయోజనం పొందుతున్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేందుకు భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని నల్లమల డిక్లరేషన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పోడు రైతులకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు స్ప్రింక్లర్లు, డ్రిప్పు, అవకాడో, వెదురు వంటి మొక్కలు మొత్తం ఉచితంగా అందించేందుకు 12,600 కోట్ల కేటాయించినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.



**యాచారం మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామంలో కోదూరు ధీరజ్ ,సంతని దీప్తి వారి సహకారంతో ఛత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు,ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ..: దశ, యాచారం**

## డిమాండ్లను పరిష్కరించాలని వీఆర్ఏల ధర్నా

**దశ, రంగారెడ్డి:** తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏ లు రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ లోని కలెక్టరేట్ గేట్ ముందు వీఆర్ఏ,వీఆర్ఏ వారసులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వీఆర్ఏ వారసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏ లను జీవో నెంబర్ 81 మరియు 85 ప్రకారం మిగిలిన 3797 మంది విఆర్ఏ లకు నియామక ఉత్తర్వులు ఇవ్వలని డిమాండ్ చేశారు. తమకు పే స్కేల్ జీఓ ను వెంటనే విడుదల చేయాలని,అర్హులైన వారికి ప్రమోషన్స్, 61 సంవత్సరాలు పై బడిన విర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, మరణించిన విఆర్ఎల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.